
# కథ అడ్డం తిరిగింది

**- మంజరి**




"నమస్కారమండి..."

ఇంట్లోంచి బయటకొచ్చిన భారీకాయం ఉలిక్కిపడి, పనిమీద పోతున్నప్పుడు ఎవరైనా ఎదురుపడి నమస్కారం చెయ్యడం శుభమని గుర్తొచ్చి, నమస్కారం చేసిన జీవుడువైపు ప్రసన్నంగా చూడబోయి, ఆ మనిషి భుజానికి వ్రేలాడుతున్న గుడ్డసంచీ గమనించి, ఆ సంచి లావుగా నిండుకుండలా వుండటం పసిగట్టి, ఏ భావం ప్రకటించాలో తెలియని వాడిలా చూసేడు.

"రచయితనండి..." భారీకాయం సంశయం కనిపెట్టి నెమ్మదిగా చెప్పాడతను, మాసిన గెడ్డం తడుముకుంటూ. అతని గొంతులో కాస్త జంకు లేకపోలేదు.

"నేను పబ్లిషర్ని కానే..." అని, ఆ మాటలోని లాజిక్కుకి మురిసిపోయింది భారీకాయం.

"మీరు బలే జోకులేస్తారు..." అంటూ పకాలున నవ్వాడు రచయిత. ఆ నవ్వు తెచ్చిపెట్టుకున్నదని తెలిసిపోతుంది. ఎదుటివాడిని దారికి తెచ్చుకోవాలంటే ఆ మాత్రం నటన అవసరమని అనుభవం మీద గుర్తించిన వాడతను.

"నీ పేరు?" అదేమీ పట్టించుకోకుండా అడిగింది భారీకాయం.

"శతదినోత్సవమండి..."

"అదేం పేరయ్యా, ఎక్కడా వినలేదు..."

ముసిముసిగా నవ్వాడు రచయిత.

"శతదినోత్సవం పేరుతో జూబ్లీ పిక్చరు చేస్తే గొప్పండి. హీరోయిన్ ఎంత అందగత్తెయినా పుల్లమ్మ పేరుతో నటించదు గదండి. అందుకే శతదినోత్సవం పేరెట్టుకుని కథలు తయారుచేశాను..."

"అంటే నువ్వు కథలు రాయవన్న మాట..."

ఆ మాటకి రెండు చేతులు జోడించి అన్నాడు రచయిత.

"ఫీల్డ్‌లో ఎంతమంది రాస్తున్నారండి కథలు? క్యాసెట్లు, ఇంగ్లీషు సినిమాలు చూసి కథ తయారుచేస్తారు. అసలు రాసేంత తీరిక, ఆలోచించే ఓపిక ఎవరికుంది? మీకు చెప్పాలా, సినిమా తీసి ఇండస్ట్రీని ఔపోసన పట్టేశారు..."

"ఏం లాభం? సినిమా నిర్మించినప్పుడు తగిలిన జెల్లనుండి ఇంకా తేరుకోలేదు నేను."

వెయ్యి ఏనుగుల బలం వచ్చినంత ఉత్సాహం కలిగింది శతదినోత్సవానికి, ఎదుటివాడి బలహీనత కనిపెట్టడంలో దిట్టతను. అయితే శతదినోత్సవం కథతో ఇంతవరకూ ఎవరూ సినిమా తియ్యక పోవడమనేది వేరే విషయం.

"మీరింక బెంగపడకండి. రజతోత్సవం కథలున్నాయి నా దగ్గిర..." అన్నాడు శతదినోత్సవం, భుజానికి వ్రేలాడుతున్న సంచి తడుముతూ.

భారీ కాయుడైన నిర్మాత ఉప్పెన ఉమాపతి ముఖంలో ఆశ, నిరాశలు సమానంగా కదులుతున్నాయి. మొదటి పిక్చరు అనుభవాలు ఇంకా మాసిపోలేదు. తెల్లవారురుఝాము వాకింగ్‌కి బయలుదేరినప్పుడు ఆ జ్ఞాపకాల దాడి మొదలై రోజంతా వెన్నాడుతాయి.

అతను నిర్మించిన సినిమాలో నటించిన

హీరోయిన్ తల్లితో షూటింగ్‌కి వచ్చేది. ఉదయం తిన్న టిఫిన్ అరగకముందే ప్రొడక్షన్ బాయ్‌ని పిలిచి నగరంలోని పెద్ద హోటల్స్ అన్నిటినుండి ఫ్యామిలీ ప్యాక్, స్పెషల్ క్రీమ్‌తో తెమ్మనేది. అవన్నీ వచ్చేక హీరోయిన్ కరడ్ రైస్ తిని వూరుకునేది. అలా వుండిపోయిన ఫుడ్ సద్వినియోగం చేసే ప్రయత్నంలో సినిమా షూటింగ్ పూర్తయ్యేసరికి నిర్మాత ఉమాపతి కాయం అనూహ్యంగా పెరిగిపోయింది. అదిప్పుడు ఎంత ప్రయత్నించినా తగ్గడం లేదు.

యాభై లక్షలతో ఆర్భాటంగా సినిమా మొదలెట్టేడు. సగం పూర్తయ్యేసరికి చేతిలో సొమ్ము అయిపోయింది. అది ఫినిష్ చేసి రిలీజ్ చెయ్యకపోతే నెత్తిన గుడ్డేసుకుని సొంతూరు పోవాలి. యాభై లక్షలు పది రీళ్లుగా బదిలీ అయింది. శుభం కార్డువరకూ లాగించి రిలీజ్ చెయ్యాలంటే మరో యాభై కావాలి. సొంతూరులోని ఇల్లు, పొలం అమ్మేశాడు. మిగతాది అప్పుచేసి సినిమా పూర్తిచేసి వదిలిపెట్టాడు. రెండువారాలకి ఎక్కువా నెలకి తక్కువగా ఆడిందది.

రోజుకి మూడు, నాలుగు సినిమాలు ప్రదర్శించే ఛానళ్లు ... ఆ లెక్కన సినిమాలు తయారుకావడం లేదు కాబట్టి దొరికిన సినిమా హక్కులు తీసుకోవడం ప్రారంభించేడు. అలా సినిమా అమ్ముకుని అప్పులనుండి బయటపడ్డాడు. పెట్టుబడిలో ఓ అయిదు లక్షలు మన్ను కొట్టుకుపోయింది.

ఇప్పుడేం చెయ్యాలో తోచక అయోమయంలో కొట్టుకుపోతుంటే, ఎక్కడనుంచో వూడిపడి ఆశలు రేపుతున్నాడు శతదినోత్సవం. సినిమా తియ్యడానికి సందేహించాలి కాని కథ వినడానికి కాదని తట్టింది. కప్పు కాఫీ పోస్తే కథ చెప్పుకుపోతాడు రచయిత. ఏ పుట్టలో ఏ పాముందో అంటారు పెద్దలు. అలాగే ఏ రచయిత సంచిలో ఎలాంటి కథ వుందోనంటారు సినీ మేధావులు. రచయిత టాలెంట్ తెలుసుకోవాలంటే కథ వినాలి.

అలా ఆలోచించి చేతులు కట్టుకుని వినయంగా నిలుచున్న శతదినోత్సవం వైపు ప్రసన్న పూరిత దరహాసమొకటి పారేసి నిర్మాత ఉప్పెన ఉమాపతి అన్నారు.

"కూర్చుని మాట్లాడుకుందాం రా..."

శతదినోత్సవం ఎగిరి గంతేసి, సిల్వర్ జూబ్లీ పిక్చరుకి కథ సమకూర్చిన రచయితని ఫంక్షన్‌లో స్టేజీ మీదకి పిలిచినప్పుడు, ఆ రచయిత వెళ్లినంత తీవిగా ఉమాపతిని అనుసరించేడు. కథ చెప్పే అవకాశం ఇవ్వకుండా పంపేసిన నిర్మాతలెందరో గుర్తొచ్చారతనికి. వాళ్లందర్నీ మనస్సులోనే బూతులు తిట్టడానికి ఉద్యుక్తుడవుతుండగా, సోఫాలో కూర్చుని శతదినోత్సవానికి కుర్చీ చూపించేడు ఉమాపతి.

ముళ్లమీద కూర్చున్నట్టు కాస్త ముందుకి జరిగి కూర్చున్నాడు శతదినోత్సవం. తన కదలికలు ఎదుటివారిని ఆకర్షించాలని, అవికూడా అవకాశం ఇప్పించడానికి కారణం కావచ్చునని అతని ఆశ. మనసులో ఏముందో బైటపెట్టకుండా గౌరవం ప్రదర్శించిన వాడే ఫీల్డ్‌లో నిలదొక్కుకుంటాడు. అదే అక్కడ అప్లై చేశాడు శతదినోత్సవం.

"పనిమీదపోతూ నీకోసం వెనక్కి వచ్చాను. మంచి కథ చెప్పాలి..." హెచ్చరించాడు ఉమాపతి.

అన్నిటికీ సిద్ధపడినవాడిలా తలూపాడు శతదినోత్సవం.

"సాంఘికమా, పౌరాణికమా? చారిత్రాత్మకమా, స్టూడెంట్ లవ్ స్టోరీనా? ఫ్యాక్షనా, ఫిక్షనా? జానపదమా, సంచలనాత్మకమా? భయానకమా, భీభత్సమా? ఏ కథ చెప్పమంటారు?" వినయంగా అడిగేడు రచయిత.

"నీ దగ్గర ఎన్ని కథలున్నాయి?" ఆశ్చర్యంగా ప్రశ్నించేడు ఉమాపతి.

"లెక్కంటూ ఏమీ లేదు. ట్రెండ్ మారినప్పుడు కథలు తయారుచేస్తాను. మీకెలాంటి కథ కావాలో చెబితే, చూపిస్తా నా తడాఖా..." ధీమాగా అన్నాడు శతదినోత్సవం.

చుట్ట వెలిగించుకుని అగ్గిపుల్ల ఎక్కడ పడేయాలో తెలియని వాడిలా తటపటాయించి, ఆ సమస్యకి సమాధానం కనుగొన్నట్టు ఎదురుగా కనిపిస్తున్న యాష్‌ట్రేలో పడేసి అన్నాడు ఉమాపతి.

"సంచలనాత్మక కథ ఒకటి చెప్పు..."

శతదినోత్సవం వెంటనే గుడ్డ సంచీలోకి చెయ్యిపోనిచ్చి అడుగునుంచి ఓ పేపర్ల కట్ట బయటకులాగి, ఓసారి దానివైపు ప్రేమగా చూసి అన్నాడు,

"బ్రూస్‌లీ గతించాక జాకీచాన్ సినిమాలు వీరవిహారం చేస్తున్న రోజుల్లో తయారుచేసిన సంచలనాత్మక కథ ఇది. ఇందులో ప్రధాన పాత్రలు రెండు. ఈ ఆలోచనతో నీలకంఠం



## కోరిక తీరింది!

హాట్ అండ్ సెక్సీగా అందరి చేతా పిలిపించుకుంటున్న హీరోయిన్ బెంగాలీ భామ బిపాశాబాసు. ఇవాళ సక్సెస్‌ను చవి చూసిన ఆమె ఆనందానికి హద్దుల్లేవు. అదలాగుంచి, తన అభిమాననటుడైన సంజయ్ దత్‌తో కలిసి పని చేయటం మరింత సంతోషాన్ని కలగజేస్తున్నదిట. ఆ చిత్రం పేరు 'రక్త్.' దర్శకుడు మహేశ్ మాంజ్రేకర్.

"షో" తీశాడు..."

"నీలకంఠం 'షో' గురించి ఇప్పుడెందుకు? ఆ సినిమా జాతీయస్థాయిలో బహుమతి కొట్టేసింది. నీ కథ చెప్పు..."

శతదినోత్సవం గొంతు సర్దుకున్నాడు.

".... అదొక పల్లెటూరు, వెయ్యిమంది జనం, మూడొందల కుటుంబాలు వున్న వూరు. గోపీ, రాధ ప్రేమించుకున్నారు..."

"ఇందాక రెండే పాత్రలన్నావు?" మధ్యలో అడ్డం వచ్చాడు నిర్మాత.

"ప్రధాన పాత్రలు రెండన్నాను, లక్షల్లో పారితోషికం ఇవ్వాలి కాబట్టి. ఇంటర్వెల్ తరువాత సెకండ్ హీరోయిన్ ఎంటరవుతుంది. పారితోషికం ఇవ్వాల్సిన అవసరం లేకుండా ఆ పాత్రకి కొత్తమ్మాయిని తీసుకుని ప్రోత్సహిస్తాం..."

అర్థమైనట్టు తలాడించాడు నిర్మాత.

"... హీరోయిన్ తండ్రికి, హీరో తల్లికి ఏనాటినుంచో శత్రుత్వం వుంది. అందుచేత గోపీ, రాధల ప్రేమని విచ్ఛిన్నం చెయ్యడానికి ఎవకివారు ప్రయత్నిస్తూ వుంటారు. హీరో, హీరోయిన్ పాట పాడుకున్నాక ఫైట్ వుంటుంది..."


"సినిమాలో ఎన్ని పాటలుంటాయి?" నిర్మాత ప్రశ్న.

"ఆరు..." రచయిత జవాబు.

"ఫైట్లు?"

"అవీ ఆరే..."

"పాత చింతకాయ ఫార్ములా..." తేలిగ్గా కొట్టిపారేశాడు నిర్మాత.



"మరీ అలా తీసి పారేయకండి. పాత సీసాలో కొత్తసారా అన్నట్టు కథ కొత్తది. ఇంతవరకూ తెలుగులో ఇలాంటి కథ రాలేదు. అవసరమైతే ఒకటి, రెండు పాటలు తగ్గించవచ్చు. ఫైట్లు మాత్రం ఆరుండాలి... ఇక్కడ కాంప్రమైజ్‌కి అవకాశం లేదు."

"ఎందుకని?" ప్రశ్నించి, ఆరిపోయిన చుట్ట వెలిగించుకున్నాడు నిర్మాత. రెట్టించిన ఉత్సాహంతో చెప్పసాగేడు శతదినోత్సవం.

"ఓ చైనీయుని వద్ద కుంగ్‌ఫూ నేర్చుకున్నాడు హీరో. అప్పుడు కొన్ని చిన్న చిన్న ఫైట్లుంటాయి. గురువుతో పోరాడి గెలవడంతో హీరోపాత్ర ఎలివేట్ అవుతుంది. హీరోయిన్ తండ్రి జపాన్ నుండి ఓ ఫైటర్ని పిలిపిస్తాడు. అది తెలిసి జపాన్ ఫైటర్ని హతమార్చమని మనుషుల్ని పురమాయిస్తుంది హీరో తల్లి. ఆ మనుషులు జపాన్ ఫైటర్ చేతిలో తన్నులు తిని తిరిగొస్తారు. ఆ సమయానికి ఇంట్లో వుంటాడు హీరో. అనుచరులు చెప్పింది విని ఆవేశంతో ఫైటర్‌తో తలపడతాడు హీరో. జపాన్ విద్యతో హీరోని హతమారుస్తాడు ఫైటర్..."

ఉలిక్కిపడ్డాడు నిర్మాత. శతదినోత్సవంవైపు అనుమానంగా చూసి అడిగేడు.

"హీరో చచ్చిపోతే ఎలా?"

కథ చెప్పడంలో తను విజయం సాధించినట్టు అర్థమై చిన్నగా నవ్వి అన్నాడు శతదినోత్సవం,

"సరిగ్గా అదే ఆలోచన వస్తుంది, సినిమా చూస్తున్న సగటు ప్రేక్షకుడికి. అప్పుడు ఇంటర్వెల్ కార్డు పడుతుంది. బయటకొచ్చిన ప్రేక్షకుడు తీవ్రంగా ఆలోచిస్తాడు. హీరో నిజంగా చచ్చిపోయాడా? లేక అలా చూపించారా? అని. ఇంటర్వెల్ తరువాత కథేమిటో అంతుబట్టదు ప్రేక్షకుడికి..."

కళ్లు పెద్దవిచేసి అడిగాడు నిర్మాత.

"ఆ తర్వాత?"

ఇంతలో పనిమనిషి కాఫీ తెచ్చి చెరో కప్పు ఇచ్చింది. ఉమాపతి గబగబా త్రాగడం ప్రారంభించేడు. అదిపూర్తి కావడానికి పది నిముషాలు పట్టింది. నిర్మాత కొత్త చుట్ట ముట్టించి అన్నాడు,

"కథ మొదలెట్టు..."

0000

"తిరిగి సినిమా మొదలయింది.

మొదట క్లోజప్‌లో తెరనిండా హీరో శవం కనిపిస్తుంది. లాంగ్‌షాట్‌లో ఊరిజనం గుమిగూడి కళ్లనీళ్లు పెట్టుకుని ఉంటారు. హీరో శవం ప్రక్కన జుట్టు విరబోసుకుని దుఃఖిస్తున్న హీరోయిన్ తలెత్తుతుంది. ఆమె కళ్లు చింతనిప్పుల్లా ప్రతీకార జ్వాలతో రగిలిపోతుంటాడు. చుట్టూ కలియజూసి ఓ ప్రక్క నిలుచున్న తండ్రిమీద దృష్టి నిలిపి గంభీరంగా అడుగుతుంది.

"నీ కడుపు నిండిందా?"

"ఏమిటమ్మా నువ్వనేది?" అడిగాడు తండ్రి.

"నేననేది ఏమిటంటే, నా కడుపు వండాక నీ కడుపు నిండిందాని!"

అతను తెల్లబోయి తేరుకుని అంటాడు,

"ఇలాంటి గ్రామాలు ఓ వంద కొన గలిగిన డబ్బుంది మనదగ్గిర. పట్నంలో లెక్కకి మించి డాక్టర్లున్నారు. కడుపొచ్చినా, రాకపోయినా వైద్యం చేయగల శక్తి సంపన్నులు వారు. నాకు తెలిసిన స్పెషలిస్టుకి చూపిస్తాను..."

"ఎంతకి తెగించి మాట్లాడుతున్నావ్? తెలుగు మహిళ ఒక్కడ్నే ప్రేమించి, ఆడితోనే కడుపు పండించుకుంటుంది. నీలాంటి కసాయి కూతురు మనసు తెలుసుకోకుండా కడుపు తీయించి మరొకరితో పెళ్లి జరిపిస్తాడు. కాని నిజం నిప్పులాంటింది. ఏదో రోజు గతం తెలుసుకుని పెళ్లాడినవాడు ఆత్మహత్య చేసుకుంటాడు. ప్రేమించినవాడు జపాన్ ఫైటర్ చేతిలో చచ్చిపోయి, పెళ్లాడినవాడు ఆత్మహత్య చేసుకుంటే, అప్పుడు నీ కడుపు చల్లబడుతుంది. అవునా?" ప్రశ్నించి, గుమిగూడిన ప్రజలవైపు ఆవేశంగా చూస్తుంది.

".... ఇదా మనం కోరుకున్న సమాజం? దానికోసమేనా కష్టాలు భరించి జీవిస్తున్నది?" గర్జించి,

"కాదు..." అంటూ ప్రజలు నినదించాక తండ్రిని తీక్షణంగా చూసి అంటుంది హీరోయిన్.

"...నాలాంటి తండ్రులకి బుద్ధి చెప్పే రోజొకటి వస్తుంది. అప్పుడు నువ్వు అరిచి గింజుకున్నా ఎలాంటి ప్రయోజనం వుండదు. నా ప్రేమలోని నిజాయితో, శక్తీ గుర్తించేసరికి ప్రజలు నీమీద తిరగబడి తరిమి తరిమి కొడతారు. అందుకోసం యముడితో పోరాడి నా ప్రియుడ్ని తీసుకొస్తాను. జాగ్రత్త..." చూపుడువేలు తండ్రి వైపు చూపించి నెమ్మదిగా కదిలిపోతుంది.

"పిక్చరులో కామెడీ వుండదా?" సడన్‌గా అడ్డొచ్చాడు నిర్మాత.

శతదినోత్సవం కొన్ని క్షణాలు మౌనం వహించి, అంతవరకూ చెప్పిన సీన్ నుండి బయటపడి నిర్మాత ప్రశ్నకి జవాబు ఇవ్వసాగేడు.

"బ్రహ్మాండమైన కామెడీ వుంటుంది. హీరో ప్రక్కన గుడ్డివాడుగా బ్రహ్మానందం, కుంటివాడుగా అలీ వుంటారు. హీరోయిన్ వెంట ఇద్దరమ్మాయిల్ని పెడతాం. హీరో, హీరోయిన్ పార్కులో ప్రేమగీతం పాడుతుంటే .... అవతలి ప్రక్క గుడ్డోడు, కుంటోడు పేరడీ సాంగ్ అందుకుంటారు. గుడ్డోడి ప్రేయసీ బట్టలిప్పేసి, "నన్ను పట్టుకో..." అంటుంది. గొప్ప సెక్సు సీన్లు తియ్యొచ్చిక్కడ..."

"ఇంతకీ హీరోయిన్ ఎక్కడికి పోయింది?" నిర్మాత అడిగాడు.

రెండు క్షణాలు కళ్లు మూసుకుని కామెడీ ట్రాక్ నుంచి మెయిన్ పిక్చరులోకి ప్రవేశించి కళ్లు తెరిచాడు శతదినోత్సవం. ఏవో దృశ్యాలు కదులుతున్నట్టు గది మూలకి చూసి, నెమ్మదిగా నిర్మాతవైపు దృష్టి సారించాడు.

"హీరోయిన్ నగరానికి వచ్చేసింది. ప్రియుడు జ్ఞాపకాలతో విరహగీతం పాడుకుంటూ చార్మినార్ ప్రక్కనుంచి సిటీ లిమిట్స్ దాటింది. పాట పూర్తయ్యేసరికి పెద్దగా అరుపులు వినబడ్డాయి. ఆమె బాహ్య ప్రపంచంలో పడి, తనని ఓ ఎద్దు పొడవటానికి వస్తున్నదని గ్రహించి పరుగెడుతుంది.." చెప్పడం ఆపి అడిగాడు శతదినోత్సవం, "ఆడవిరాజు ఒక డబ్బింగ్ సినిమా చూశారా?"

"లేదు" నిర్మాత జవాబిచ్చాడు.

"అందులో సింహం హీరోని వెంటాడే దృశ్యాలు ఒళ్లు గగుర్పొడిచే రీతిలో చిత్రీకరించారు. సరిగ్గా అలానే తియ్యాలి హీరోయిన్‌ని ఎద్దు వెంబడించే దృశ్యాలు... ఇక్కడ గ్రాఫిక్స్ అవసరం వుంది. కథ డిమాండ్ మేరకు విదేశాల్లో గ్రాఫిక్స్ చేయించామని. ఇంతవరకూ ఏ తెలుగు చిత్రంలోను రాని విధంగా ఖర్చుకి వెనుకాడకుండా చిత్రీకరించడం జరిగిందని ప్రచారానికి వాడుకోవచ్చు... ఎద్దు హీరోయిన్‌ని సమీపించి కొమ్ములతో పొడవబోయింది. అప్పుడు ఓ వ్యక్తి మధ్యకి దూకి ఎద్దు కొమ్ములు అందుకుని వెనక్కి నెట్టుకుంటూ పోయాడు. తనని లొంగదీసుకున్న ఆ సాహసికి సాష్టాంగ పడుతుంది ఎద్దు. అప్పుడతను ఎద్దుతో గంభీరంగా చెబుతాడు, "ఇకనైనా బుద్ధిగా వుండు. ఒంటరిగా కనిపించిన ఆడవాళ్లని, అబలల్ని పొడవాలని చూడకు. స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయం..." హీరోయిన్ పరుగున వచ్చి ఆ వ్యక్తికి కృతజ్ఞతలు చెప్పబోతుంది. అతను అచ్చు తన ప్రియుని పోలికలతో వుండటం గమనించి స్పృహ తప్పి పడిపోతుంది...

"అప్పుడేం జరుగుతుంది?" టెన్షన్‌గా అడిగేడు ఉమాపతి.

"హీరోలా ఉన్న ఆ వ్యక్తి హీరోలా ఆమెని తన గుడిసెకి తీసుకెళ్లి వైద్యం చేస్తాడు. స్పృహలోకి వచ్చి తన హృదయ విదారక స్టోరీ చెబుతుంది హీరోయిన్. పుట్టి బుద్ధెరిగాక అలాంటి విషాదగాథ విని వుండకపోవడంతో కాసేపు విలపించి, హీరోయిన్‌కి సాయం చేస్తానని మాటిస్తాడు. అయితే అవతల వున్నది గొప్ప జపాన్ ఫైటర్. ప్రస్తుత కథానాయకునికి కండబలం వుంది గాని ఫైటింగ్ తెలియదు. అప్పుడు అతన్ని నాగరీకునిలా తీర్చిదిద్ది జపాన్ తీసుకువెళ్లడానికి రెడీ అవుతుంది హీరోయిన్. అదిగో అప్పుడే ఎంటరవుతుంది సెకండ్ హీరోయిన్. ఆమెని పెళ్లిచేసుకుంటానని హీరో మాటిచ్చి వున్నాడు. అందుచేత తమతోపాటు సెకండ్ హీరోయిన్‌ని కూడా జపాన్ తీసుకెళతారు. థర్టీసిక్స్ ఛాంబర్ ఆఫ్ షావోలిన్ లెవెల్లో హీరో ట్రెనింగ్ అవుతుంటాడు. ఇక్కడ హీరోయిన్, సెకండ్ హీరోయిన్ హీరోతో డ్రీమ్ సాంగ్స్ వేసుకుంటూ అప్పుడప్పుడూ కీచులాడుకుంటుంటారు..." ఆగి వూపిరి పీల్చుకున్నాడు రచయిత శతదినోత్సవం. ఆ కాస్త వ్యవధిలో నిర్మాత అన్నాడు.

"అబ్బో... జపాన్ వెళ్లడమంటే చాలా ఖర్చవుతుంది..."

నవ్వేడు శతదినోత్సవం.

"మన కథకి ఎయిర్ పోర్టు, విమానాలు చూపించక్కర్లేదు. అదంతా డైలాగులతో లాగించేద్దాం. ఫిల్మ్ సిటీలో సెట్టు వేయించి షూటింగ్ చేస్తే ఖర్చు తగ్గిపోతుంది."

మెచ్చుకోలుగా చూసేడు నిర్మాత.

"చిత్ర నిర్మాణం గురించి కొంత వ్యవహారం నీకు తెలును. పర్లేదు, పనికొస్తావు. మిగతా కథ చెప్పు..." అన్నాడు.

ఆ ప్రశంసకి శతదినోత్సవం ఛాతీ కొద్దిగా విస్తరించింది.

"జపాన్‌లో ట్రైనింగ్ పూర్తయింది. అక్కడ నుంచి నేరుగా పల్లెటూరు వచ్చాడు హీరో. అతన్ని చూసి ఊరిజనం జడుసుకుని పారిపోతారు. హీరో తల్లి కొడుకుని కౌగలించుకుని ఏడుస్తుంది... సెంటిమెంట్ మిస్ అవకూడదు కాబట్టి ఇక్కడ బలమైన డైలాగులు రాయాలి... ఆ డైలాగులు పూర్తయ్యాక భూకంపం వస్తున్న ఎఫెక్ట్ సృష్టించి, హీరోయిన్ తండ్రి ఫైటర్‌తో ఎంట్రీ చూపించాలి.



ఫైట్ మొదలవుతుంది.

హీరోయిన్, సెకండ్ హీరోయిన్ చేసుకున్న ఒప్పందం ప్రకారం చెరోవైపు నేలమీద రూపాయి బిళ్లలు పడేస్తారు. ఫైట్ చేస్తున్న హీరో మొదట బిళ్ల తొక్కితే అది పడేసిన అమ్మాయికి దక్కుతాడు. ఒకరు కలకత్తా కాళిని, రెండోవారు బెజవాడ కనకదుర్గని మొక్కుకుంటూ టెన్షన్‌గా రూపాయి బిళ్లల వంక చూస్తుంటారు. ఫైట్ భీకరంగా జరుగుతూ ఉంటుంది. హీరో నైపుణ్యాన్ని చూసి ఆశ్చర్యపడతాడు జపాన్ ఫైటర్. ఒకచోట ఫైట్ ఆపి హీరోని అడుగుతాడు, "నా గురువు వద్ద ఫైట్ నేర్చుకున్నావు కదూ?"

హీరో సమాధానం చెప్పకుండా నవ్వుతాడు.

"గురువు ద్రోహం చేస్తాడనుకోలేదు..." అని, తిరిగి వుత్సాహంగా ఫైట్ మొదలెడతాడు జపాన్ ఫైటర్. ఇద్దరూ అలా కొట్టుకుంటూ తుప్పలు, గోతులు దాటి కొండపైకి వెళతారు. చివరగా కేరళకి చెందిన మర్మ కళ ఉపయోగించి జపాన్ ఫైటర్ని ఓడిస్తాడు హీరో. అప్పుడు రూపాయి బిళ్లలు గుర్తొచ్చి ఫైట్ మొదలైన స్థలానికి వచ్చి వెదుకుతుంటారు హీరోయిన్, సెకండ్ హీరోయిన్లు.

అక్కడ రూపాయి బిళ్లలు లేవు.

ఇద్దరూ బిక్క మొహాలతో నిలుచుంటే హీరోవచ్చి అడుగుతాడు.

"ఏమిటి వెదుకుతున్నారు?"

"ఏం లేదు..." ఇద్దరూ తడబడతారు.

"నేను చెప్పనా?"

వాళ్లు ఆశ్చర్యంగా చూస్తారు.

## మళ్లీ శ్రీదేవి...!

'హేరా ఫేరీ, హంగామా' వంటి హిట్ చిత్రాలను అందించిన దర్శకుడు ప్రియదర్శన్ ఇప్పుడు చాలా బిజీగా వున్నాడు. ఓ వైపు రేడ్ అండ్ టైలర్ సూటింగ్స్ వారి ఆడ్ ఫిల్మ్ చేయటం, మరో వైపు అందాలతార శ్రీదేవితో ఒక చిత్రం తీయటం ప్రస్తుతం అతను చేస్తున్న పనులు. చాలా కాలంగా తెరకు దూరంగా వున్న శ్రీదేవికి ఇంత కన్నా మంచి అవకాశం వుండదనుకుంటున్నారు.



"ఫైట్ ప్రారంభానికి ముందు చెరో రూపాయి బిళ్ల క్రింద పడేసి, నేను ఏది తొక్కితే ఆ పిల్ల నన్ను చేసుకోవాలని ఒప్పందం, అవునా?"

ఇద్దరూ తలలు వూపుతారు.

"అంటే ఇందులో నా యిష్టాయిష్టాలు ఏమీ లేవన్నమాట. మీ ఇద్దరూ చేసుకున్న ఒప్పందం నేనొప్పుకోవాలి. ఒక్కమాట నన్ను అడిగి వుంటే నా అభిప్రాయం చెప్పి వుండేవాడిని..." బాధగా అంటాడు హీరో.

"ఇప్పుడు మాత్రం పోయిందేముంది, నీ అభిప్రాయం చెప్పు నాయనా..." హీరో తల్లి అంటుంది.

"ఈమెని పెళ్లి చేసుకుంటానని మాటిచ్చాను. ఈమెని ప్రేమించాను. అదంతా గ్రహించకుండా నా ఆత్మగౌరవానికి భంగం కలిగేటట్టు ప్రవర్తిస్తే ఎలా చెబుతానమ్మా. జీవితంలో సరదా వుండాలి కాని, జీవితమే సరదా అనుకోకూడదు..."

"ఇక్కడ పరాయి వాళ్లెవరూ లేరు, నీ మనసులోని మాట చెప్పేసేయి..."

హీరో జేబులోంచి రెండు రూపాయి బిళ్లలు తీసి చూపిస్తాడు.

"అంటే.." హీరోయిన్ తండ్రి సందేహం వ్యక్తం చేస్తాడు.

జవాబుగా హీరోయిన్ల భుజాలమీద చేతులు వేసి దగ్గరకు లాక్కుని నడిపించుకుంటూ వెళతాడు హీరో. అప్పుడు శుభం కార్డు పడుతుంది..."

"అది సరే... హీరోయిన్ కడుపు పండిందని ఒకచోట అన్నట్టుగానే?" గుర్తుచేశాడు నిర్మాత.

"ఒక హాస్పిటల్ షాటు, బిడ్డని ఆయా చేతుల్లో పెట్టి హీరోయిన్ ఏడ్చుకుంటూ బయటకు రావడం, పాచ్ వర్క్ చేసినప్పుడు తీసి, ప్రియుడు జ్ఞాపకాలతో హీరోయిన్ విరహగీతం పాడడానికి ముందు ఎడిటింగ్‌లో జతచేద్దాం..." తేలిగ్గా చెప్పాడు శతదినోత్సవం.

"చచ్చి బ్రతికిన మనిషి, అనే సినిమా చూశావా?" అడిగేడు నిర్మాత, కొన్ని క్షణాలు మౌనం తర్వాత.

"లేదు. సాధారణంగా సినిమాలు చూడను. వాటి ప్రభావం నా కథలమీద పడుతుందనే భయంవల్ల. ఇంతకీ ఆ సినిమాలోని విశేషం ఏమిటి?" అడిగేడు శతదినోత్సవం.

"చెబుతాను... వీల్స్ ఆఫ్ ఫైర్, అన్‌టచ్‌బుల్స్ అనే రెండు సినిమాలు కలిపి హిందీలో ఓ సినిమా తీశారు. అదక్కడ హిట్ కావడంతో తెలుగు నిర్మాత ఒకాయన హుటాహుటీన విమానంలో బొంబాయి వెళ్లి దాని హక్కులు కొని తెలుగులో నిర్మించాడు. అదే మళ్లీ కన్నడంలో కొన్ని మార్పులతో తీశారు. అలాగే భగత్‌సింగ్ కథతో ఒకేసారి రెండు సినిమాలు విడుదలయ్యాయి. ఇన్ డీసెంట్ ప్రపోజల్ అనే ఇంగ్లీషు సినిమా కథని తెలుగులో రెండు సినిమాలుగా తీశారు. అలాగే కొద్ది మార్పులతో "చచ్చి బ్రతికిన మనిషి" సినిమా కథని ఇప్పుడు నాకు చెప్పావు..." తాపీగా అన్నాడు నిర్మాత.

నెత్తిన పిడుగుపడిన వాడిలా వుండిపోయాడు శతదినోత్సవం. అతని ముఖం తెల్లగా పాలిపోయింది. గొంతెండి పోయినట్టు గుటకలు మ్రింగి వణుకుతున్న స్వరంతో అన్నాడు,

"నిజంగానే నేను ఆ సినిమా చూడలేదండి..."

"ఆ సినిమా చూసి ఈ కథ రాసావని నేనడం లేదు. నువ్వా సినిమా చూడలేదని నాకు తెలుసు..."

"అంత నమ్మకంగా ఎలా తెలిసింది?" ఆశ్చర్యం దాచుకోలేకపోయేడు రచయిత.

"ఆ సినిమా చూసుంటే, నిర్మాత ఉప్పెన ఉమాపతి పేరు గమనించి వుండేవాడివి."

నిలువు గుడ్లేసుకుని చూడసాగాడు రచయిత శతదినోత్సవం.

"దిగులుపడకు... నీలాంటి బడుగు రచయితలు మోసపోవడం ఈ ఫీల్డ్‌లో సహజం. ఒకడు రాసిన నవల అచ్చయ్యాక, దానినే మరోడు సీరియస్‌గా రాస్తున్న కాలమిది. నువ్వీ కథ చాలా ఏళ్ల క్రితం తయారుచేసి కనిపించిన వాడి కల్లా వినిపించి వుంటావు. ఆ కథ పట్టుకొచ్చి నాకు ఎవడో చెబితే నచ్చి సినిమాతీసి చేతులు కాల్చుకున్నాను."

కొన్ని క్షణాలు నిశ్శబ్దం.

"క్షమించండి..." హటాత్తుగా అన్నాడు శతదినోత్సవం.

"క్షమించడం దేనికి?"

"నాకథతో సినిమా తీసి నష్టపోయినందుకు..."

నిర్మాత కాసేపు శతదినోత్సవం ముఖంలోకి చూసి అన్నాడు,

"సినీ ఫీల్డ్‌లో ఎలా బ్రతుకుదామని వచ్చావయ్యా! ఇక్కడ ప్రేమ, స్నేహం, జాలి వుండవు. విజయం సాధిస్తే అంతా నీ చుట్టూ ప్రదక్షణ చేస్తారు తప్ప అవకాశం ఇచ్చి ఆదుకోరు. రేపోసారి కనిపించు. నా స్నేహితుడు డైలీ సీరియల్ తీస్తున్నాడు. దాని రచయిత సమయానికి స్క్రిప్ట్ ఇవ్వకుండా ఏడిపిస్తున్నాడట. కొన్ని ఎపిసోడ్స్ నీకిప్పిస్తాను. నీ ముఖం చూస్తుంటే తిండి తిని రెండురోజులయినట్టుంది... ఈపూట ఇక్కడే భోజనం చేసి వెళ్లు.."

శతదినోత్సవం కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

భోజనం చేసేక ఉమాపతిని అడిగేడు శతదినోత్సవం.

"మీ సినిమా కథే చెబుతుంటే నన్నెందుకు వారించలేదు?"

నవ్వాడు ఉమాపతి.

"మట్టి కొట్టుకుపోయిన నా సినిమా కథని ఆసక్తికరంగా చెప్పావు. ఆ సినిమా ఇలా తీసుంటే విజయం సాధించేవన్న ఆలోచన కలిగించావు. నువ్వు కథ చెబుతుంటే నిజంగా జూబ్లీ పిక్చరు తీసినంత ఆనందం పొందేను. సినిమా నిర్మించడానికి ధైర్యం చాలడం లేదు. కాని లేకపోతే నీకో అవకాశం ఇచ్చేవాడిని..."

నమస్కారం చేసి, తన గుడ్డ సంచీని ఆత్మీయంగా తడుముతూ బయటకు నడిచేడు శతదినోత్సవం. అతని ప్రమేయం లేకుండానే కాళ్లు ప్రక్క వీధిలోని మరో నిర్మాత ఇంటివైపు దారితీశాయి.

■